సోమవారం 16-09-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 457 పేజీలు: 4 | ₹6


EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచేయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp: 9491114616

email: mundadugu111@gmail.com



కొత్త వందే భారత్ రైళ్లు ప్రారంభం

మిగతా 2లో



మహిళా న్యాయమూర్తులు కలినంగా వ్యవహరించాలి

మిగతా 3లో



చేతబడి పేరుతో ఐదుగురి హత్య

మిగతా 3లో



ఆత్మహత్య చేసుకొమని వేధించారు

మిగతా 5లో

## ప్రజల వద్దకు రాకుండా

# ఏదీ ఆపదు

- 126 కి.మీల మేర రోడ్డు మార్గంలో జెంషెడ్‌పూర్
- బిజెపి నిర్వహించిన ర్యాలీలో ప్రధాని మోడీ



ముందడుగు ఝార్ఖండ్:

ప్రజల వద్దకు చేరుకోకుండా భారీ వర్షామే కాదు, ఏదీ తనను ఆపలేదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఢిల్లీ నుంచి రాంచీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన ప్రతికూల వాతావరణం నేపథ్యంలో అక్కడి నుంచి దాదాపు 126కి.మీల మేర రోడ్డు మార్గంలో జెంషెడ్‌పూర్ చేరుకున్నారు. ఈ ఏడాది చివరిలో ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ అక్కడి గోపాల్ మైదాన్‌లో భాజపా నిర్వహించిన ర్యాలీలో మిగతా 2లో

## కాంగ్రెస్ మాట ఇస్తే.. తప్పక జరుగుతోంది

- 30వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చాం
- రాహుల్ గాంధీని ప్రధానిని చేసినప్పుడే గెలిచినట్లు
- గాంధీభవన్‌లో నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి



ముందడుగు హైదరాబాద్:

కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఎంతో నమ్మకంతో మహేశ్‌కుమార్‌కు కీలక బాధ్యతలు అప్పగించిందని, పీసీసీ అధ్యక్షుడిగా తాను 38 నెలలపాటు ప్రజల తరఫున పోరాడినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన మహేశ్‌కుమార్ గౌడ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. "రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ ప్రకటించారు. కాంగ్రెస్ మాట ఇస్తే.. మిగతా 2లో

## రెండ్రోజుల్లో సీఎం పదవికి

# రాజీనామా చేస్తా

- నిర్దోషిగా నిరూపించుకునేంత వరకూ సీఎం ఉండను
- ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు

ముందడుగు ఢిల్లీ:

రెండ్రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తానని, తాను నిర్దోషిగా నిరూపించుకునేంత వరకూ సీఎం పదవిలో ఉండనని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రతిజ్ఞ చేశారు. ఢిల్లీలోని ఆప్ కార్యాలయంలో ఆదివారం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి కేజ్రీవాల్ ప్రసంగించారు. మిగతా 2లో





## మంచి ఆరోగ్యానికి మూడు సూత్రాలు

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

ముందడుగు హైదరాబాద్:


కార్పొరేట్ ఆస్పత్రి వైద్యులే పేదల వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు చేసి, తగిన సూచనలు ఇవ్వాలన్న మంచి ఆలోచనతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషంగా మిగతా 2లో

ముందడుగు
సోమవారం, 16-09-2024, హైదరాబాద్

# కొత్త వందే భారత్ రైళ్లు ప్రారంభం

- వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించిన మోడీ
- ఆరు కొత్త మార్గాలలో ప్రయాణికులకు సేవలు
- తెలుగు రాష్ట్రాలకు రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు

ముందడుగు జాతీయం:



దేశంలోని ఆరు కొత్త మార్గాలలో ప్రయాణికులకు సేవలు అందించేందుకు వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైళ్లు టాటానగర్‌పాట్నా, బ్రహ్మపూర్‌టాటానగర్, రూర్కెలాహౌరా, డియోఘర్‌వారణాసి, భాగల్పూర్‌హౌరా, గయాహౌరా వంటి ఆరు కొత్త మార్గాలలో ప్రయాణికులకు సేవలు అందించనున్నాయి. ఈ వందే భారత్ రైళ్లు గంటకు 160 కి.మీల వేగంతో ప్రయాణిస్తాయని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. 24 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిత్యం 120 ట్రిప్పులతో ఇవి ప్రయాణికులకు సేవలు అందిస్తున్నాయని తెలిపింది. తాజాగా కొత్త రైళ్లు అందుబాటులోకి రావడంతో ప్రయాణికులు డియోఘర్ (ఝార్ఖండ్)లోని బైద్యనాథ్ ధామ్, వారణాసి(ఉత్తరప్రదేశ్)లోని కాశీ విశ్వనాథ ఆలయం, కాళీఘాట్, కోల్‌కతా(పశ్చిమ బెంగాల్)లోని బేలూర్ మఠం పుణ్యక్షేత్రాలకు సులువుగా ప్రయాణించవచ్చని రైల్వేశాఖ మంత్రి తెలిపారు.

### తెలుగు రాష్ట్రాలకు రెండు వందేభారత్ రైళ్లు

తెలుగు రాష్ట్రాల ప్రజలకు కొత్తగా రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. వీటిని ఈనెల 16న అహ్మదాబాద్ నుంచి ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. రెండు రైళ్లలో ఒకటి తెలంగాణలోని హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌కు, మరొకటి ఏపీలోని విశాఖపట్నం నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ మధ్య రాకపోకలు సాగించనున్నాయి.

## గెలవగానే గ్రామాలను మరిచిపోతారు



మన నాయకులు కాదు మన సేవకుల పనితీరు భలే చిత్రంగా ఉంటుంది. ఎన్నికల ముందు ఓట్ల కోసం గల్లీగల్లీ తిరుగుతారు. ఇంటింటికి వెళ్లి దండాలు పెడుతారు. ఎన్నికల్లో ఫలితాలు వచ్చాక గెలుపొందిన వారు ఆ గ్రామాల వైపే వెళ్లినా దాఖలాలు చాలా తక్కువ. అధికారాన్ని కట్టబెట్టిన ప్రజలు ఏలా ఉన్నారో, వాళ్ల జీవితాలు, వాళ్ల సమస్యలు ఏలా ఉన్నాయో తెలుసుకోవాలనే ఆలోచనే రాదు.. కనీసం ప్రతి నెల, రెండు నెలలకు ఒకసారైనా గ్రామంలో ఎమ్మెల్యేతో ముఖాముఖి, ఎంపీతో ముఖాముఖీ నిర్వహించాలనే ఆలోచన చేయరు. ప్రజలు జీతం ఇచ్చేది సేవకుడిగా సేవ చేయడానికే అనే విషయమే మన పాలకులకు గుర్తు రాదు.

- రాజేంద్ర, పౌండర్ యూత్ ఫర్ యాంటీ కరప్షన్

## ప్రజల వద్దకు రాకుండా ఏదీ ఆపదు

(మొదటిపేజీ తరువాయి)

ప్రసంగించారు. "భారీ వర్షంతో పాటు ఏ అవరోధాలు మీ వద్దకు రాకుండా అడ్డుకోలేవు. మీ ఆప్యాయత నా హృదయాన్ని తాకింది. లోక్‌సభ ఎన్నికల సమయంలో దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విపక్షాలు కుట్రలు చేసినా.. ప్రజలు మాత్రం భాజపాకే పట్టం కట్టారు" అన్నారు. "ఝార్ఖండ్‌లో జేఎంఎం ప్రభుత్వం వనరులను దోచుకుంటోంది. గతంలో మేం అధికారంలో ఉన్న సమయంలో జిల్లా ఖనిజ నిధి ద్వారా మీ హక్కులకు భరోసా ఇచ్చాం. అధికార దాహంతో ఉన్న జేఎంఎం, ఆర్జేడీ, కాంగ్రెస్ ఝార్ఖండ్‌కు అతిపెద్ద శత్రువులు. ఝార్ఖండ్‌లో చొరబాట్లు అతి పెద్ద సవాల్‌గా ఉన్నా.. జేఎంఎం సారథ్యంలోని కూటమి ప్రభుత్వం దాన్ని అంగీకరించేందుకు ఇష్టపడటంలేదు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు రాష్ట్ర జనాభా సంఖ్యలో మార్పు తీసుకొస్తుంది. ఇక్కడి ప్రజలు అభద్రతతో ఉన్నారు" అని తెలిపారు.

## మంచి ఆరోగ్యానికి మూడు సూత్రాలు

(మొదటిపేజీ తరువాయి)

ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. బోరబండలోని నాట్కో ప్రభుత్వ పాఠశాలలో స్వర్ణ భారత్ ట్రస్ట్ హైదరాబాద్ చాప్టర్, ఏఐజీ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభించారు.

పౌష్టికాహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, దురలవాట్లకు దూరంగా ఉండటం.. ఈ మూడు సూత్రాలను తప్పనిసరిగా పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం మన సొంతమని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. వీటిపై వైద్యులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బోరబండ బస్తీలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడంలో భాగస్వాములైన ఏఐజీ ఆస్పత్రి యాజమాన్యానికి, ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్ నవీన్‌రెడ్డి, శిబిరంలో సేవలు అందించిన వైద్యులకు స్వర్ణ భారత్ ట్రస్ట్ నిర్వాహకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ మాట ఇస్తే.. తప్పక జరుగుతోంది

(మొదటిపేజీ తరువాయి)

తప్పక జరిగితీరుతుందని నిరూపించాం. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో రూ.2లక్షల రుణమాఫీ చేసి చూపించాం. ఆర్టీసీలో ఇప్పటివరకు 85 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారు. మోదీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర పెంచి మహిళలకు భారంగా మార్చింది. మేం రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. వ్యవసాయ రుణం రూ.2లక్షలకు పైగా ఉన్న రైతులు భయపడొద్దు. రూ.2లక్షలకుపైగా ఉన్న మొత్తాన్ని రైతులు బ్యాంకుల్లో చెల్లిస్తే రూ.2లక్షల రుణమాఫీ పూర్తవుతుంది. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోతేనే యువతకు ఉద్యోగాలు వస్తాయని చెప్పాం. ఇప్పటికే 30వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చాం. ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ ఇచ్చి విద్యార్థులకు ఎంతో మేలు చేశాం. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10లక్షలకు పెంచాం. ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణంతో హైదరాబాద్ గమనమే మారిపోయింది. కొత్తగా నిర్మించే రీజినల్ రింగ్‌రోడ్డుతో తెలంగాణ స్వరూపమే మారుతుంది. ఇప్పటివరకు జరిగిన ఎన్నికలు, విజయాలు సెమీఫైనల్స్ మాత్రమే.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసినప్పుడే మనం ఫైనల్స్‌లో గెలిచినట్లు. 2029 ఫైనల్స్‌లో మనం ఘన విజయం సాధించాలి.

## రెండ్రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తా

(మొదటిపేజీ తరువాయి)

ఆప్ కష్టాల్లో ఉన్నప్పుడు సాక్షాత్తు భగవంతుడే తమతో ఉండి ముందుకు నడిపించాడని కేజ్రీవాల్ అన్నారు. దేవుడిచ్చిన ధైర్యంతో శత్రువులతో పోరాడతామన్నారు. ఆప్ నాయకులు సత్యేందర్ జైన్, అమానతుల్లా ఖాన్ ఇంకా జైల్లోనే ఉన్నారని.. త్వరలోనే వారు బయటకు వస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

### త్వరలో కొత్త సీఎం ఎంపిక

ఆప్ నుంచి మరొకరు సీఎం అవుతారని, కొత్త సీఎం ఎంపిక కోసం రెండు, మూడ్రోజుల్లో పార్టీ సమావేశం నిర్వహిస్తామని కేజ్రీవాల్ పేర్కొన్నారు. "ఆప్‌లో చీలికలు తెచ్చి ఢిల్లీలో అధికారంలోకి రావాలని భాజపా కుట్ర పన్నింది. మా పార్టీని ముక్కలు చేసేందుకే నన్ను జైలుకు పంపారు. కానీ ఎన్ని ఎత్తులు వేసినా పార్టీని విచ్ఛిన్నం చేయలేకపోయింది. నన్ను జైల్లో పెట్టి ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా రాజ్యాంగాన్ని రక్షించాలనే ఇన్నాళ్లు రాజీనామా చేయలేదు. జైలు నుంచి ప్రభుత్వాన్ని ఎందుకు నడపకూడదని సుప్రీం కోర్టే ప్రశ్నించింది. ప్రభుత్వాన్ని నడపవచ్చని వెల్లడించింది" అని కేజ్రీవాల్ అన్నారు.

ముందడుగు
సోమవారం,
16-09-2024,
హైదరాబాద్

# భద్రాద్రి పేరుతో విరాళాలు వసూలు చెయొద్దు

- ఖగోళ యాత్ర అనే పేరుతో విరాళాలు సేకరణ
- దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఈఓ ఫిర్యాదు



**ముందడుగు భద్రాచలం:**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాద్రి, శ్రీరామ టెంపుల్ ఆఫ్ యూఎస్ఏ పేరుతో అమెరికాలోని అట్లాంటా నగరంలో భద్రాద్రి ఆలయం నమూనాతో మరో దేవాలయాన్ని నిర్మించి విరాళాలు సేకరిస్తున్న నిర్వాహకులను భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి ఆలయ ఈవో ఎల్‌రమాదేవి హెచ్చరించారు. ఖగోళ యాత్ర అనే పేరుతో కొన్ని పట్టణాల్లో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న యూఎస్ఏ నిర్వాహకులు అదివారం భద్రాచలం చేరుకున్నారు. భద్రాద్రి శ్రీ రామ టెంపుల్ ఆఫ్ యూఎస్ఏ పేరుతో భద్రాచలంలోని ఆర్యవైశ్య సత్రంలో సీతారాముల కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ విషయం తెలుసుకున్న భద్రాద్రి ఆలయ ఈవో రమాదేవి వారిని నిలదీశారు. భద్రాద్రి పేరుతో విరాళాలు ఎలా వసూలు చేస్తారని ప్రశ్నించారు.

ఈ విషయంపై రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుకు ఫిర్యాదు చేశారు. భద్రాద్రి శ్రీరామ టెంపుల్ ఆఫ్ యూఏస్ఏ పేరుతో విరాళాలు సేకరించే విషయంపై అదివారం సాయంత్రం మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు ఈవో తెలిపారు. ఎవరైనా భద్రాద్రి ఆలయం పేరును వాడుకోవడం కానీ, ఆలయంలోని మూలవిరాట్‌ల చిత్రాలను ప్రదర్శించి విరాళాలు సేకరిస్తే న్యాయ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మహిళా న్యాయమూర్తులు కఠినంగా వ్యవహరించాలి

- మహిళలకు న్యాయవాద వృత్తి సవాళ్లతో కూడిన పని
- సుప్రీంకోర్టు మాజీ జస్టిస్ హిమా కోహ్లీ



**ముందడుగు జాతీయం:**

తమ న్యాయవాది వృత్తిలో మహిళా న్యాయమూర్తులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల పదవీ విరమణ చేసిన జస్టిస్ హిమా కోహ్లీ అభిప్రాయపడ్డారు. మహిళా న్యాయమూర్తులు సైతం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ మేరకు వ్యాఖ్యానించారు. కుటుంబ న్యాయస్థానాలకు, శిశు సంక్షేమం మొదలైనవాటిని మహిళా న్యాయమూర్తులే ఎందుకు నడపాలని ఆమె ప్రశ్నించారు. అన్ని విభాగాల్లో వారు తమ ఉనికి ఉండేట్లు చూసుకోవాలన్నారు. బెంచ్ ఏర్పాటులో లింగవివక్ష హేయమైనదిగా ఆమె అభివర్ణించారు. తొలితరం న్యాయమూర్తులకు కార్యాలయాలు, వనరులు, మౌలిక వసతులు సైతం లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు.

ఓ మహిళ న్యాయవాద వృత్తిని ఎంచుకోవడమే సవాళ్లతో కూడిన పనిగా జస్టిస్ హిమా కోహ్లీ అభిప్రాయపడ్డారు. జ్యుడిషియల్ ఆఫీసర్‌గా బెంచ్‌కు వెళ్లడం సులభమేనని, కానీ.. బార్ నుంచి బెంచ్‌కి వెళ్లడం కష్టమన్నారు. తన న్యాయవాద వృత్తిలో తోటి ఉద్యోగులతో ఎప్పుడూ ఇబ్బంది పడలేదన్నారు. న్యాయమూర్తులు మన సాక్షిని మాత్రమే వింటారని.. ప్రజలు సర్వోన్నత న్యాయస్థానంపై నమ్మకం ఉంచాలని కోరారు. వర్చువల్ హియరింగ్ ద్వారా కేసుల వినడంతో న్యాయం నేరుగా సామాన్యులకి చేరుతుందని ఈ సందర్భంగా ఆమె ప్రశంసించారు. ఇక, జస్టిస్ హిమా కోహ్లీ దిల్లీ హైకోర్టులో తొలి మహిళా న్యాయమూర్తిగా విధులు నిర్విర్తించగా.. సుప్రీం కోర్టులో తొమ్మిదో మహిళా న్యాయమూర్తిగా విధులు నిర్వర్తించారు. ఈ నెల 1న ఆమె న్యాయమూర్తిగా పదవీ విరమణ చేశారు.

# చేతబడి పేరుతో ఐదుగురి హత్య

## ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో దారుణం



**ముందడుగు ఛత్తీస్‌గఢ్:**

ప్రపంచం టెక్నాలజీపరంగా దూసుకుపోతుంది. ప్రపంచం నలుమూలలా ఎక్కడ, ఏం జరిగినా క్షణాల్లో తెలిసిపోతుంది. సాంకేతికతంగా రోజురోజుకు ఎంత అభివృద్ధి చెందినా కొందరు మాత్రం అంధవిశ్వాసాలతో కొట్టుమిట్టాడుతున్నారు. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. కుంట పీఎస్ పరిధిలోని ఇట్కల్‌లో చేతబడి చేస్తున్నారన్న అనుమానంతో గ్రామస్థులు ఐదుగురిని హత్య చేశారు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. చేతబడి వల్ల తమ కుటుంబాల్లో వ్యక్తులు అనారోగ్యానికి గురయ్యారని, అందుకే వారిని హత్య చేసినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల్ని అదుపులోకి దర్యాప్తు చేస్తున్నారు.

ముందడుగు
సోమవారం,
16-09-2024,
హైదరాబాద్

## షేక్ హసీనాపై 155కి చేరిన
# కేసుల సంఖ్య
### తమ దేశం రప్పించేందుకు
### తాత్కాలిక ప్రభుత్వం ప్రయత్నాలు



**ముందడుగు జాతీయం:**

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో తలదాచుకుంటుంది. బంగ్లాదేశ్ రప్పించేందుకు తాత్కాలిక ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఇదే సమయంలో ఆమెపై అనేక కేసులు కూడా నమోదవుతూనే ఉన్నాయి. తాజాగా ఓ హత్య అభియోగాలపై మరో కేసు నమోదయ్యింది. దీంతో షేక్ హసీనాపై నమోదైన కేసుల సంఖ్య 155కి చేరింది. ఇటీవల బంగ్లాదేశ్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో 22 ఏళ్ల విద్యార్థి హత్యకు సంబంధించి హసీనాతోపాటు మరో 58 మందిపై హత్య కేసు నమోదైనట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఇలా భారత్‌లో ఆశ్రయం పొందుతున్నప్పటి నుంచి హసీనాపై ఇప్పటివరకు 155 కేసులు నమోదయ్యాయి. ఇందులో హత్య కేసులే 136 ఉన్నాయి. మారణహోమం, ఇతర నేరాలకు సంబంధించి ఏడు, మూడు అపహరణ, ఎనిమిది హత్యాయత్నంతో పాటు బీఎన్‌పీ పార్టీ ఊరేగింపుపై దాడికి సంబంధించిన కేసులున్నాయి.



# సంతలో మహిళలను అద్దెకు ఇస్తారు
## ధడీచా పేరుతో కొనసాగుతున్న ఆచారం

**ముందడుగు మధ్యప్రదేశ్:**

మనదేశంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేకమైన ఆచార, సంప్రదాయాలు ఉన్నాయి. ఇప్పటికి పురాతన పద్ధతులు పాటించేవారు ఉన్నారు. అలాంటిది మధ్యప్రదేశ్‌లోని శివపురిలో మహిళల సంత జరుగుతుండటం అందరినీ కలచివేస్తున్నది. ధడీచా పేరుతో కొనసాగుతున్న ఈ తిరోగమన ఆచారం దిగ్భ్రాంతికి గురి చేస్తున్నది. ఈ సంతలో యువతులు, మహిళలను అద్దెకు ఇస్తారు. నచ్చిన యువతి/మహిళను నెలలు, సంవత్సరాల కోసం అద్దెకు తీసుకుంటారు. ఆమె కుటుంబ సభ్యులు, అద్దెకు తీసుకునేవారు స్టాంపు పేపర్లపై ఒప్పందం రాసుకుంటారు. పెండ్లి చేసుకోవడానికి తగిన యువతి దొరకనివారు, తమ ఇండ్లలోని వయోవృద్ధుల సంరక్షణ కోసం మహిళలు అవసరమైనవారు ఈ విధంగా ఒప్పందాలు చేసుకుంటారు. అద్దె రూ.15,000 నుంచి ప్రారంభమై, కొన్ని లక్షల వరకు ఉండవచ్చు. కన్యలకు ఎక్కువ ధర ఉంటుందని, అయితే ఈ ఒప్పందాన్ని తిరస్కరించే హక్కు మహిళలకు ఉంటుందని స్థానికులు చెప్పుతున్నారు.


## నంద్యాల అకాడమీ డైరెక్టర్ వంశీకృష్ణ ఐలికి
# జెసిఐ కమల పత్ర అవార్డు



**ముందడుగు హైదరాబాద్:**

హైదరాబాద్ ప్యారడైజ్ వద్దగల అన్నపూర్ణ కన్వెన్షన్ జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ జే సి ఐ వీక్ లో భాగంగా నిర్వహించిన గ్రేట్ దే సెలబ్రేషన్స్ జరిగింది. ఈ కార్యక్రమంలో జెసిఐ వరంగల్ కాకతీయ పూర్వపు అధ్యక్షులు మరియు నంద్యాల అకాడమీ డైరెక్టర్ జెసి వంశీకృష్ణ ఐలిని జెసిఐ ఇండియా జాతీయ అధ్యక్షులు జె ఎఫ్ ఎస్ రాకేష్ శర్మ మరియు జాతీయ సహాధ్యక్షులు జే ఎఫ్ ఎస్ రమేష్ దడిగల జోన్ ప్రెసిడెంట్ గోవింద్ కంకానీలు జేసిఐ నేషనల్ అవార్డు కమల పత్ర అందజేశారు. ఈ అవార్డుకి నామినేట్ చేసిన జెసిఐ వరంగల్ కాకతీయ అధ్యక్షులు జెసి రాజేందర్ కులగానికి వంశీకృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జెసి మహేందర్ గుండం, పూర్వపు అధ్యక్షులు జెసి నార్లపురం రాజు మరియు జెసి కార్తీక్ సుతారిలు పాల్గొన్నారు

## భారత పురాణ, ఇతిహాసాలపై
# వర్చువల్ సమావేశం
## పాల్గొన్న 7దేశాల పండితులు, ప్రముఖులు



**ముందడుగు హైదరాబాద్:**

ప్రపంచ తెలుగు సమితి, "వరల్డ్ తెలుగు కన్సార్టియం" 2వ అంతర్జాతీయ సమావేశం వర్చువల్ అదివారం ఉదయం 5 గంటలకు ఉత్సాహంగా జరిగింది. ఈ సభలో భారతదేశం, అమెరికా, న్యూజీలాండ్ మొదలగు 7 దేశాలనుండి ప్రముఖులు, పండితులు, వక్తలు పాల్గొన్నారు. వీరందరూ భారత పురాణ, ఇతిహాసాలలో నుండి కొన్ని ముఖ్యాంశాల పై ప్రసంగములు, చర్చలు చేసి అందరికీ నూతనోత్సాహం కలిగించారు. ప్రపంచ తెలుగు సమితి వ్యవస్థాపకురాలు లలిత రామన్ ఈ సమితి ధ్యేయం తెలుగు సాహితీ సేవ, అంతర్జాతీయ సాహితీ వేత్తల సందర్శనము, మరియు భారతీయ సంస్కృతి, ప్రపంచ సాహిత్యాల వ్యాపనంపై విశేషంగా కృషి చేశారు. ముఖ్య అతిథిగా హజరైన వంగూరి చిట్టెన్ రాజు ప్రసంగంలో భారతీయ సాంప్రదాయం, చరిత్ర యొక్క ప్రాముఖ్యత వివరించారు. సాహిత్యంపై కాల ప్రభావం కలదని వివరించారు. వంశీ రామ రాజు ప్రపంచ తెలుగు సభలతో, పుస్తక ప్రచురణలతో తెలుగును వెలుగుగా వ్యాపించాలి అని సెలవిచ్చారు. ప్రముఖ రచయిత భువన చంద్ర ఆత్మీయ అతిధిగా విచ్చేశారు. శ్రీ హవిష, రాధిక మంగిపూడి సమన్వయ కర్తలుగా, రచయిత్రి షామీర్ జానకీ దేవి సహాయంతో సభను లాఘవంగా నిర్వహించారు. ఈ సభను మీర్స్ యూట్యూబ్ లో, కల్చరల్ టీ వీ ద్వారా తిలకించే అవకాశాన్ని కల్పించారు.

ముందడుగు
సోమవారం, 16-09-2024, హైదరాబాద్

## మహిళను వేధింపుల కేసులో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై సస్పెన్షన్



ముందడుగు ఆంధ్రప్రదేశ్:

ముంబాయి సినీ నటి అరెస్ట్ చేసి ఇబ్బందులకు గురిచేసిన కేసులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, విజయవాడ మాజీ సీపీ కాంతిరాణా తాతా, ఐపీఎస్ అధికారి విశాల్ గున్నిని సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ముగ్గురిపై ముంబయి నటి వ్యవహారంతోపాటు పలు అభియోగాలున్నాయి. తప్పుడు కేసులో ముంబయి సినీ నటి కాదంబరీ జత్వానీని అరెస్టు చేసి, ఇబ్బందులకు గురిచేసిన వ్యవహారంలో కీలకపాత్రధారులని చెబుతున్న నాటి విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతిరాణా, డీసీపీ విశాల్ గున్ని చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఐపీఎస్ అధికారులపైనే తీవ్రస్థాయి ఆరోపణలు రావడంతో దీనిపై డీజీపీ ద్వారకా తిరుమలరావు విచారణకు ఆదేశించారు.

ఆయన ఆదేశాలతో విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు.. ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో కాదంబరీ జత్వానీ, ఆమె కుటుంబసభ్యులపై నమోదైన కేసు ఫైళ్లను పరిశీలించారు. కేసు నమోదు, దర్యాప్తులో అనేక లొసుగులు ఉన్నట్లు గుర్తించారు. వీటిపై నివేదికను రూపొందించి డీజీపీకి అందజేశారు.

# రాత్రిపూట రైలులో గట్టిగా మాట్లాడొద్దు..

### 1 నుండి 4 ఏళ్ల పిల్లలకు ఉచిత టికెట్ ■ భారతీయ రైల్వేలో అనేక రూల్స్

ముందడుగు రైల్వే:

భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా ప్రతినిత్యం వేలాది రైళ్లను నడుపుతోంది.. ఈ రైళ్లలో ప్రతిరోజూ కోట్లాది మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారు. ప్రయాణీకులు తమ స్థలం నుండి మరొక ప్రదేశానికి సులభంగా రైళ్లలో ప్రయాణిస్తున్నారు.

**చిన్న పిల్లలకు నో టికెట్**

భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా పెద్ద నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. భారతీయ రైల్వే నెట్‌వర్క్ ప్రపంచంలోని అతిపెద్ద రైలు నెట్‌వర్క్‌లలో ఒకటిగా పేరు పొందింది. ఈ నెట్‌వర్క్ దేశంలోని సరిహద్దు ప్రాంతాలను పెద్ద మెట్రోలతో కలుపుతుంది. ప్రయాణీకుల ప్రయాణాన్ని సులభతరం చేయడానికి భారతీయ రైల్వే అనేక రూల్స్ పెట్టింది. అందులో.. రైలులో ప్రయాణించేటప్పుడు చిన్న పిల్లలకు టిక్కెట్లు తీసుకోవలసిన అవసరం లేదని భారతీయ రైళ్లలో ప్రయాణించే వారికి తెలుసు. అయితే.. నిర్ణీత వయోపరిమితిలోపు పిల్లలు మాత్రమే రైలులో ఉచితంగా ప్రయాణించగలరు.

**అగ్ని, పేలుడు పదార్థాలు నిషేధం**

భారతీయ రైల్వే నిబంధనల ప్రకారం, 1 నుండి 4 సంవత్సరాల మధ్య పిల్లలు రైలులో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ పిల్లలకు ఎలాంటి రిజర్వేషన్ ఛార్జీ లేదు. అలాగే.. 5 నుండి 12 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలకు టికెట్ తీసుకోవాలి. 5 నుండి 12 సంవత్సరాల మధ్య పిల్లల కోసం సీటు లేకుండా ఉంటే.. హాఫ్ టికెట్ కొనవలసి ఉంటుంది. ఒకవేళ సీటు రిజర్వేషన్ కోసం టికెట్ కోసం పూర్తి మొత్తాన్ని చెల్లించాలి. భారతీయ



రైళ్లలో ప్రయాణిస్తున్నట్లయితే, మీరు కొన్ని విషయాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. భారతీయ రైళ్లలో ప్రయాణించేటప్పుడు మీరు అగ్ని, పేలుడు పదార్థాలకు సంబంధించి తీసుకువెళ్లకూడదు. అలాగే.. రాత్రిపూట రైలులో ప్రయాణించేటప్పుడు గట్టిగా మాట్లాడొద్దు.

# ఆత్మహత్య చేసుకోమని వేధించారు

### తన వైకల్యాన్ని చూసి సమాజం వెక్కిరించింది ■ పారాలింపిక్స్ విజేత నవ్‌దీప్ సింగ్

ముందడుగు జాతీయం:

తన వైకల్యాన్ని చూసి సమాజం వెక్కిరించినా.. ఆత్మహత్యే నీకు శరణ్యమంటూ వేధించినా.. వాటినే గెలుపునకు మార్గంగా మార్చుకున్నాడు స్టార్ జావెలిన్ త్రోయర్ నవదీప్ సింగ్. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అతడు తన గతాన్ని గుర్తుచేసుకున్నాడు.

**దారుణంగా అవమానించారు**

పారాలింపిక్స్‌లో జావెలిన్ త్రో ఎఫ్41 ఈవెంట్‌లో నవ్‌దీప్ సింగ్ బంగారు పతకం సాధించిన సంగతి తెలిసింది. ఈ స్థాయికి చేరుకునేందుకు ప్రేరణగా నిలిచిన వారి గురించి అడిగిన ప్రశ్నకు అతడు స్పందించాడు. మరుగుజ్జుగా పుట్టిన తనకు ఎదురైన అవమానాలను ఈ సందర్భంగా వెల్లడించాడు. "నువ్వేమీ చేయలేవు. నీ వల్ల ఏదీ సాధ్యం కాదని చాలా మంది అవమానకరంగా మాట్లాడారు. మరి కొందరైతే.. నీకు ఇలాంటి జీవితం ఎందుకు..? ఆత్మహత్య చేసుకోవడమే మంచిదంటూ వేధించారు. అలాంటి వారి నుంచే నేను ప్రేరణ పొందాను" అని నవదీప్ తెలిపాడు.

**బల్లెం విసిరి చరిత్ర సృష్టించాడు**

నేను క్రీడా ప్రపంచంలోకి అడుగుపెట్టేందుకు నా తండ్రి ఎంతో సహకరించారు. అడుగడుగునా వెన్నంటే ఉన్నారు" అంటూ నవదీప్ తన తండ్రిని గుర్తు చేసుకున్నాడు. ఇటీవల జరిగిన పారిస్ పారాలింపిక్స్‌లో మరుగుజ్జు జావెలిన్ త్రోయర్ నవ్‌దీప్ సింగ్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఎఫ్41 ఈవెంట్‌లో పాల్గొన్న అతడు 47.32 మీటర్ల మేర బల్లెం విసిరి చరిత్ర సృష్టించాడు. స్వర్ణం సాధించి అంతర్జాతీయ వేదికపై దేశ కీర్తిని మరింత పెంచాడు. ప్రతిభతో అందరి దృష్టిని తనవైపునకు తిప్పుకోవడమే కాక.. ఎంతో మంది అభిమానం సొంతం చేసుకున్నాడు. అయితే, తొలుత అతడు రజతం సాధించాడు. అయితే స్వర్ణం గెలిచిన ఇరాన్‌కు చెందిన సదేగ్‌పై అనూహ్యంగా వేటు పడింది. దీంతో నవ్‌దీప్ సింగ్‌కు పసిడి పతకం లభించింది.

